www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 26 అక్టోబర్ 2024 | 5 | కాకినాడ



27న మంచాల రవిబాబు సంస్మరణ సభ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఈనెల 27వ తేదీ ఆదివారం స్థానిక సుందరయ్య భవన్లో మంచాల రవిబాబు సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు సిహెచ్.అజయ్‌కుమార్, టి.రాజా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 1979లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా, అనంతరం రైల్వేలో ఉన్నత అధికారిగా, అనేక సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాల్లో సేవలందించిన మంచాల రవిబాబు క్యాన్సర్ వ్యాధితో ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లో మరణించారని అన్నారు. ఆయన మృతికి సంతాపంగా ఆదివారం ఉదయం 10 గంటలకు సుందరయ్య భవన్లో జరిగే రవిబాబు సంస్మరణ సభకు పూర్వ విద్యార్థులు, శ్రేయోభిలాషులు, ప్రజాస్వామికవాదులు హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

తెరుచుకోని వెబ్‌సైట్లు..!

- వెలవెలబోతున్న సచివాలయాలు
- పింఛన్లు, రేషన్ కార్డుల కోసం నిరీక్షణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గ్రామ స్వరాజ్యాన్ని సాధిస్తామంటూ వైసిపి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థ సక్రమంగా సాగేందుకు వీలుగా అవసరమైన ఉద్యోగులను నియమించింది. మీ సేవ, ఏపి ఆన్‌లైన్ కేంద్రాల్లో అందించే సేవలన్నింటినీ సచివాలయాల పరిధిలోకి తీసుకొచ్చింది. గత ఐదేళ్ల కాలంలో ఏ పని కావాలన్నా ప్రజలు సచివాలయాన్నే ఆశ్రయించేవారు. ఇటీవల అధికార పగ్గాలు చేపట్టిన కూటమి ప్రభుత్వంలో ఈ వ్యవస్థ ఉంటుందా? లేదా మూత పడుతుందా? అన్నా సందిగ్ధత నేటికీ నెలకొంది.

ప్రస్తుతం సచివాలయాల్లో సాగుతున్నా సచివాలయాల నుంచి అందించే సేవలకు అవాంతరాలు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టాక పాత వ్యవస్థలను పూర్తిగా ప్రక్షాళన చేయాలని ప్రయత్నాలు ప్రారంభించింది. దీంతో పథకాలకు సంబంధించిన కొన్ని వెబ్‌సైట్లు మూతపడ్డాయి. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ, పల్లెల్లో ప్రజలకు సత్వరమే సమస్యల పరిష్కారం అయ్యేలా ఏర్పాటైన సచివాలయాలు ప్రస్తుతం ప్రజలకు ఉపయోగకరంగా లేవనే భావన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా వెబ్‌సైట్లు పనిచేయకపోవడంతో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందే రోగులకు ఇక్కట్లు తప్పడం లేదు. కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు



లేకపోవడంతో ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో సేవలకు నిరాకరిస్తున్నారు.

జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 620 సచివాలయాలు ఉన్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని ప్రత్తిపాడు మండలంలో 26, శంఖవరం మండలంలో 16, రౌతులపూడి మండలంలో 17, ఏలేశ్వరం మండలం రూరల్‌లో 15, ఏలేశ్వరం అర్బన్‌లో 9 సచివాలయాలు ఉన్నాయి. గతంలో సచివాలయాల వ్యవస్థ ద్వారా 545 రకాల సేవలు అందించేది. కూటమి ప్రభుత్వం వచ్చాక సచివాలయాల్లో సేవలు నిర్వీర్యమయ్యేలా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కూటమి సర్కార్ అధికార పగ్గాలు చేపట్టి 5 నెలలు అయినా కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్ల మంజూరుకు చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. పథకాలకు సంబంధించిన వెబ్‌సైట్లు పని చేయకపోవడంతో ప్రజలు రేషన్ కార్డులు, పింఛన్ల కోసం సచివాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. గతంలో ఏ పనికైనా సచివాలయాలకు వెళ్లే పరిస్థితి ఉండటంతో సందడిగా కన్పించేవి. ప్రస్తుతం ఆ వాతావరణం కన్పించడం లేదు. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు వెళ్తున్న ప్రజలకు సచివాలయ సిబ్బంది నుంచి వెబ్‌సైట్లు పని చేయడం లేదనే సమాధానం తప్ప ఇంకేమి రావడం లేదు. ఎప్పుడు వెబ్‌సైట్లు తెరుచుకుంటాయనే ప్రశ్నకు వారి నుంచి సమాధానం లభించడం లేదు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి ప్రజలకు కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తక్షణమే వెబ్ సైట్‌లు ఓపెన్ చేయాలి



సచివాలయాల్లో తక్షణమే వెబ్‌సైట్లు ఓపెన్ చేయాలి. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు అవుతున్నప్పటికీ ఆరోగ్యశ్రీ కార్డులు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ దార్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రచారాలు మానుకుని ప్రజల అవసరాలు తీర్చాలి.

–రొంగల ఈశ్వరరావు, సిఐటియు కార్యదర్శి,

సచివాలయాల చుట్టూ తిరుగుతున్నాం



కూటమి ప్రభుత్వం వస్తే ప్రజల కష్టాలు తీరుతాయని ఆశించాం. సచివాలయాల్లో వెబ్ సైట్లు ఓపెన్ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఏదైనా రోగమొచ్చి ఆసుపత్రికి వెళితే ఆరోగ్యశ్రీ కార్డు లేనిదే వైద్యం అందించడం లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వెబ్‌సైట్లు ఓపెన్ చేయించేలా చర్యలు తీసుకోవాలి.

- ఏనుగు మాధవి, ప్రత్తిపాడు



బకాయి జీతాలు చెల్లించాలని నినదిస్తున్న క్లాప్ వాహన డ్రైవర్స్

విధులను బహిష్కరించిన క్లాప్ డ్రైవర్లు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 25లోగా తమ సమస్యలను పరిష్కరించకపోతే విధులను బహిష్కరిస్తామన్నా కార్మికుల నోటీసులకు సంబంధిత అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో శుక్రవారం క్లాప్ వాహన డ్రైవర్లు విధులను బహిష్కరించారు. గత 3 నెలల జీతాల బకాయిలను చెల్లించాలని, ఏడాది కాలంగా మినహాయించిన పిఎఫ్, ఇఎస్ఐ సొమ్మును కార్మికుల ఖాతాలకు జమ చేయాలని క్లాప్ వాహన డ్రైవర్లు ఈ నెల 18వ తేదీన నగర పాలక సంస్థ కమిషనర్, ఎంహెచ్ఒ, సంబంధిత కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్ నుంచి కానీ, అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో శుక్రవారం నుంచి వాహన డ్రైవర్లు విధులను బహిష్కరించారు. వాహన యార్డ్ వద్ద అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన 105 క్లాప్ వాహనాలపై 120 మంది కార్మికులు పని చేస్తున్నారన్నారు. నిత్యం నగరంలో ప్రతి ఇంటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నారని అన్నారు. వీరికి గత 3 నెలల కాలం నుంచి కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. దాదాపు ఏడాది కాలంగా పీఎఫ్, ఇఎస్ఐ సొమ్మును కాంట్రాక్టర్ కార్మికుల జీతం నుంచి మినహాయించుకుని సంబంధిత శాఖలకు జమ చేయకపోవడం సరి కాదన్నారు. తక్షణమే పీఎఫ్, ఇఎస్ఐ ఖాతాలకు కట్ చేసుకున్న సొమ్మును జమ చేయాలని డిమాండ్ చేశారు. క్లాప్ వాహన డ్రైవర్ల జీతాల సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న కార్మికులకు 3 నెలల జీతాలు చెల్లించపోతే ఆ కుటుంబాలు ఎలా బతుకుతాయని ప్రశ్నించారు. డ్రైవర్ల సేవలను వినియోగించుకునేందుకు కార్పొరేషన్ అధికారులు చూపుతున్న చొరవ వారికి జీతాలు ఇప్పించేందుకు ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. జీతాల సమస్యపై అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే కలగజేసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. సమస్యను పరిష్కరించకపోతే సోమవారం నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంతోష్, ఇస్మాయిల్, శివశంకర్, దుర్గాప్రసాద్, కె.రాము, భైరవ స్వామి, శ్రీను, సూరిబాబు, గంగాధర్, దుర్గబాబు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

పేద నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసిన డిఎస్‌సి ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఉచిత డిఎస్‌సి కోచింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న ఉచిత డిఎస్‌సి కోచింగ్‌ను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర, ఎస్‌విఎస్.అప్పలరాజు, భద్రం, కొత్త కొండబాబు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నవీన్‌కుమార్

27న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట బ్రౌన్ పేట లిటిల్ ఏంజెల్స్ పాఠశాల ఆవరణలో ఈనెల 27వ తేదీ ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సప్పా రామారావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ సిఎస్ రత్నరాజు క్లినిక్, అనన్య డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ జరిగే వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు సంబంధించి చికిత్స, బీపీ, షుగర్ వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్టు చెప్పారు. సామర్లకోట పరిసర ప్రాంత ప్రజలు సద్వియోగం చేసుకోవాలని కోరారు.

ఆహ్లాదకరంగా బోట్ క్లబ్ ఉద్యానవనం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

బోటు క్లబ్ ఉద్యానవనాన్ని ఆహ్లాదకరంగా ఉండే రీతిలో మరింత అభివృద్ధి చేయనున్నట్లు ఎంఎల్ఎ పంతం నానాజీ అన్నారు. శుక్రవారం వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్నప్రసాద్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులలో బోటు క్లబ్ ఉద్యానవనం అధిక విస్తీర్ణంలో ఉందన్నారు. వాకర్స్ సౌలభ్యం కోసం బెంచీలు సమకూర్చడం జరిగిందన్నారు. ఇటీవల పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి బీచ్ ఫెస్టివల్ నిర్వహించాలని కోరినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, రవిశంకర్ పట్నాయక్, ఓం నమశ్శివాయ, రాజా పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నేతలు

కార్పొరేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ


కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిఐటియు నాయకులు కలెక్టర్‌ను కోరారు. శుక్రవారం సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి షాన్‌మోహన్‌ను సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీ నర్ పలివెల వీరబాబు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2023 డిసెంబర్ 2024 జనవరి మధ్య జరిగిన మున్సిపల్ సమ్మె సందర్భంగా సమ్మె కాలానికి జీతం, సంక్రాంతి బోనస్‌గా రూ.1000 చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ కాకినాడ నగరంలో అమలు కాలేదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఆగస్టు నెలలో కమిషనర్‌ను కోరినా అమలు కాలేదన్నారు. నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జోక్యం చేసుకోవాలని కోరారు.

రూ.10 లక్షలు మంజూరు

ప్రజాశక్తి - తొండంగి

మండలంలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునర్నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు అయ్యాయని ఎంఎల్ఎ యనమల దివ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత నెలలో తుపాన్ ప్రభావంతో విద్యుత్ స్తంభాలతోపాటు ఇతర పరికరాలు దెబ్బతిన్నాయని తెలిపారు.

కార్టూ'నిజం'



ఉప్పాడ తీరం కల్లోలం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

బంగాళాఖాతంలో తరచూ ఏర్పడుతున్న వాయుగుండంతో ఉప్పాడ సముద్ర తీరం అల్లకల్లోలంగా మారుతుంది. తుపానుల సమయంలో సముద్ర కెరటాలు ఉవ్వెత్తిన ఎగసి పడుతున్నాయి. అలల తాకిడికి రక్షణగా వేసిన రాళ్లు బీచ్ రోడ్డుపైకి పడటంతో ఉప్పాడ కాకినాడ వెళ్లే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. దానా తుపాన్ కారణంగా జిల్లాలో వర్షాలు లేనప్పటికీ పశ్చిమబెంగాల్, ఒడిసా రాష్ట్రాల మధ్య తీరం దాటింది. దీని ప్రభావంతో ఉప్పాడ తీరంలో రాకాసి అలలు విరుచుకుపడుతున్నాయి.



రామన్నపాలెం వద్ద ఆగి ఉన్న బోట్లు

వాయుగుండం కారణంగా రెండు రోజులపాటు అలల తాకిడి ఎక్కువగా ఉంటుందని మత్స్యకార పెద్దలు తెలిపారు. అలల తాకిడికి ఉప్పాడలో ఉన్న మాయాపట్నం, సూరాడపేట గ్రామాల్లో పలు గృహాలు కోతకు గురవుతున్నాయి. కనీసం పట్టించుకోవలసిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీరంలో అలలు తాకిడి ఎక్కువగా ఉండటంతో మత్స్యకారులు ఇప్పటికే వేటను నిలుపుదల చేసి బోట్లును రామన్నపాలెం ఉప్పుటేరు వద్ద లంగర్లు వేసి నిలుపుదల చేశారు. కనీసం ఇలాంటి సమయంలోనైనా మత్స్యకార భరోసాను ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఉంది. వేటలు లేక అధిక వడ్డీలకు అప్పులు చేసుకుని కుటుంబ పోషణ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని మత్స్యకారులు వాపోతున్నారు. మే నెలలో రావాల్సిన మత్స్యకార భరోసా నేటికీ రాలేదని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 5 నెలలు దాటినా మత్స్యకారులను ఆదుకునే దిశగా ప్రయత్నాలు చేయక పోవడం బాధాకరమని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేట నిషేధ సమయంలో రావలసిన నిషేధ సొమ్మును అందిఇవ్వాలని



ఉప్పాడ చిన్నవంతెన వద్ద ఎగిసిపడుతున్న కెరటాలు

కోరుతున్నారు. వేటాడడమే తప్ప మరి ఏ పని చేతకాని మత్స్యకారులకు విపత్తి సమయాలలో జీవనోవత్తి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు మత్స్యకారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వేట నిషేధ సొమ్మును అందివ్వండి

వేట నిషేధ సమయంలో ఇవ్వాల్సిన సొమ్మును వెంటనే అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. మే నెలలో రావలసిన వేట నిషేధ సొమ్ము నేటికీ అందు ఇవ్వలేదు. ప్రతి ఏడాది సక్రమంగా మత్స్యకార భరోసా అందేది. ఎన్నికల సమయంలో నేటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని అమలు చేయాలి.

భూగర్భ జలాల పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కోటనందూరు

అంతరించిపోతున్న భూగర్భ జలాలను పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ యనమల దివ్య అన్నారు. శుక్రవారం తునిలో అన్న క్యాంటీన్‌ను ఆమె సందర్శించి, అక్కడున్న ప్రజలతో నేరుగా మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. తుని నియోజకవర్గానికి ఉపాధి హామీ నిధుల రూ.3 కోట్లను మంజూరు చేసిందన్నారు. తుని పట్టణం, తుని రూరల్, తొండంగి, కోటనందూరు మండలాల్లో 5 వేల ఇంకుడు గుంతల నిర్మాణానికి ఈ నిధులను వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నిగంటి సత్యనారాయణ, యనమల రాజేష్, మోతుకూరి వెంకటేష్, ఎస్.లోవరాజు, కుసుమంచి శోభారాణి, మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటరావు పాల్గొన్నారు.



అన్న క్యాంటీన్లో భోజనం వడ్డిస్తున్న యనమల దివ్య

28న కలెక్టరేట్ వద్ద వాలంటీర్ల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

ఎపి గ్రామ, వార్డు వాలంటీర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కా రాజ్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు వాలంటీర్లందరినీ కొనసాగిస్తామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.10 వేలు వేతనం చెల్లిస్తామని ఇచ్చిన హామీ అమలు కోరుతూ ఈనెల 28వ తేదీన ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనేక మంత్రివర్గ సమావేశాలు జరిగిన సందర్భంగా వాలంటీర్ల సమస్య కనీసం చర్చించలేదని, రాష్ట్రంలో రెండు లక్షల అరవై వేల మంది వాలంటీర్లు కూటమి ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారని, వాలంటీర్లకు ఉద్యోగ భద్రత సాధించేంత వరకూ పోరాడాలని, సిఐటియు వాలంటీర్లకు అన్ని వేళలా అండగా ఉంటుందని తెలిపారు.

జనవాసాల మధ్య బ్రాందీ షాపులు తొలగించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం, గండేపల్లి



ఏలేశ్వరంలో ధర్నా చేస్తున్న గ్రామస్తులు

జనావాసాల మధ్య బ్రాందీ షాప్‌ను తొలగించాలని మద్యపాన వ్యతిరేక ప్రసార కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక 12వ వార్డు ప్రజలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ మాట్లాడుతూ 12వ వార్డులో అధికార పార్టీ నాయకులు అండదండలతో మద్యం దుకాణం తెరవడానికి ఏర్పాట్లు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో మద్యం దుకాణాలు ఊరి చివర ఉండేవని, ఇప్పుడు మద్యం దుకాణాలను ప్రజల మధ్యలోనే ఏర్పాటు చేయడం దారుణమన్నారు. మహిళలు, విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని దుకాణాన్ని మరో ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.సింహాచలం, స్థానికులు జామి ఆదినారాయణ, బ్రహ్మం, అమ్మిరాజు, జామి ధనలక్ష్మి, సిరిపరపు కుమారి, ఇందిరపు కపావతి, సుబ్బలక్ష్మి, అమ్మాజీ, గోవిందమ్మ, గంగారత్నం పాల్గొన్నారు. అలాగే గండేపల్లి మండలంలోని నీలాద్రిరావుపేట గ్రామ జనవాసాల మధ్య ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరారు. శుక్రవారం జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూతోపాటు, మండల తహశీల్దార్, ఎంపిడిఒ, ఎక్సైజ్ సిఐ, ఎస్ఐలకు గ్రామస్తులు కలిసి వినతిపత్రాలను అందించారు. చర్చి, సచివాలయం, హెల్త్ సెంటర్ సమీపంలో జనవాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్నారని, దీనివల్ల స్థానికులు ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉందని, కావున మరో ప్రాంతంలో దుకాణం ఏర్పాటు చేసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఐజి అశోక్‌కుమార్

స్టేషన్‌ను తనిఖీ చేసిన ఐజి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్‌ను ఐజి.అశోక్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫ్యామిలీ తగాదాలను పరిష్కరించేందుకు పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్‌లో కౌన్సిలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. స్కూల్‌లు, కాలేజీల వద్ద జరుగుతున్న ఈవి టీజింగ్‌ను అరికట్టేందుకు పోలీసులతో జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనట్లు తెలిపారు. గతంలో కంటే రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకే జాతీయ రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి విక్రాంత్ పాటిల్, పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరిరాజు, ప్రత్తిపాడు సిఐ సూర్యఅప్పారావు, ఎస్ఐ లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

బ్లాక్ ప్లాంటేషన్ ద్వారా మొక్కల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయిభూపాలపట్నంలోని జడ్‌పి హైస్కూల్ ఆవరణలో శుక్రవారం జాతీయ ఉపాధి హామీ పథకంలో బ్లాక్ ప్లాంటేషన్ ద్వారా 100 కొబ్బరి మొక్కలను నాటారు. హైస్కూల్ హెచ్‌ఎం మల్లేశ్వరరావు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్.అయ్యప్పస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్యం ప్రసన్నకుమార్, కల్తూరి శ్రీనివాస్, పెనుమర్తి దొరబాబు, సానిపిని సురేష్, చిన్న పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 28 మందికి ఉపాధి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళాలో 28 మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. మినీ జాబ్ మేళాలో మూడు కంపెనీలు ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 93 మంది నిరుద్యోగుల పాల్గొనగా అందులో 28 మంది ఉపాధి అవకాశాలు పొందారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ సంజీవరావు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రేమ్‌కుమార్, స్కిల్ డెవలప్‌హెంట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్యామ్, కంపెనీ హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెద్ద కొత్తూరు గ్రామానికి చెందిన అండర్ –16 జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైన క్రీడాకారుడుకి ఎన్ఆర్ఐ క్రికెట్ కిట్లును పంపిణీ చేసినట్లు పోలిశెట్టి తాతీలు తెలిపారు. ఎన్ఆర్ఐ పులి రామలింగేశ్వరరావును క్రీడాకారుడిని ప్రోత్సహించాలని కోరిన వెంటనే రూ.16 వేల విలువ చేసే క్రికెట్ కిట్‌ను అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేకేటి దుర్గప్రసాద్, బండారు మణికంఠ, అడపా శ్రీను పాల్గొన్నారు.

కొండపోడుకు పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఎస్–పైడిపాల గ్రామంలో సర్వే నెంబర్–1లో గత 15 సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తున్న తమకు పట్టాలు వ్వాలని తహశీల్దార్‌ను గిరిజనులు కోరారు. ఈ మేరకు శుక్రవారం తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకుల అండదండలతో గోళ్ళ శ్రీను, గొల్లు నాగబాబు, గొల్లు సత్తిబాబు, చింతల దివానం తదితరులు తాము సాగు చేసుకుంటున్న భూమి ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఇప్పటికే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయనకు వివరించారు. కలెక్టర్ ఆదేశాలతో ఈ నెల 23న రెవెన్యూ అధికారులు సర్వే చేసి తాము సాగు చేసుకుంటున్న బూమి రెవెన్యూ భూమిగా నిర్ధారించారని తెలిపారు. ఆ భూమి సాగుదారులుగా ఉన్న తమకు పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరహాలు, ఈగల సత్తిబాబు, పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

ప్రజాశక్తి - కాజులూరు

టిడిపి సభ్యత నమోదును విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు వేపకాయల బాబ్జి కోరారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపిని మరింతగా బలోపేతం చేసేందుకు శనివారం నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనం వీరబ్రహ్మం, నీటి సంఘం మాజీ అధ్యక్షులు దాట్ల విజయగోపాలరాజు, దాట్ల బుచ్చిబాబు, కుడిపూడి కొండ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను నిలువరించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

సుంకరపాలెం పంచాయతీ పరిధిలో స్థానిక కళ్యాణ మండపం సమీపంలో అక్రమంగా నిర్మిస్తున్న నూతన నిర్మాణాలను స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు మాట్లాడుతూ మురుగు కాలవను ఆక్రమించి ప్రభుత్వ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు చేస్తున్నారని అన్నారు. ఈ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని గ్రామపంచాయతీలో గతంలోనే దరఖాస్తు చేశామని తెలిపారు. నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ కట్టడాలు నిలుపుదాల చేయాలని ఆయన కోరారు.

నేరాలు ఘోరాలు

సిహెచ్‌సిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు



స్థానిక సిహెచ్‌సిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఒక వృద్ధుడు మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తి కావడంతో అతని మృతదేహాన్ని కాకినాడ జిజిహెచ్ మార్చురీకి తరలించామని కోరంగి ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మృతిడి శరీరంపై లేత పసుపు రంగు చొక్కా, నలుపు రంగు నిక్కరు ధరించి సుమారు వయస్సు 55 నుంచి 60 వయస్సు కలిగి ఉన్నాడు. ఎవరికైనా ఈ వ్యక్తి గురుంచి తెలిస్తే వెంటనే కోరంగ పోలీస్ స్టేషన్ నెంబర్ 9440796558కు తెలియచేయాలని కోరారు.

పిఠాపురంలో కల్తీ నెయ్యి స్వాధీనం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలో కల్తీ నెయ్యి పట్టు పడడం కలకలం రేగింది. స్థానిక లయన్స్ క్లబ్ ఏరియాలో ఓ ఇంట్లో డబ్బాలలో ఉంచిన కల్తీ నెయ్యిని అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. కల్తీ నెయ్యి తయారవుతుందన్న సమాచారంతో మున్సిపల్, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకారావు మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు పద్మావతి నగర్‌లోని బి.ఫణిప్రసాద్ ఇంట్లో తనిఖీలు నిర్వహించామని జంతువుల కొవ్వు, డాల్డాతో చేసి నిల్వ ఉంచిన 315 కేజీల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కల్తీ నెయ్యిని సీజ్ చేసి దానిని ధ్వంసం చేస్తామని, తయారీదారులపై కేసు నమోదు చేస్తామని కమిషనర్ తెలిపారు.

ప్రమాదవశాత్తు పడి వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని కందరాడ గ్రామంలో బాలాజీ రైస్ మిల్ షెడ్డు పనిచేస్తూ ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి చెందాడు. రాయవరం మండలం పసలపూడి గ్రామానికి చెందిన పి.వెంకటరమణ రైస్ మిల్లులో గత మూడు రోజుల నుంచి షెడ్ పని చేస్తున్నాడు. శుక్రవారం పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు బలమైన గాయం అయ్యి మరణించాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ గుణశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు వెంకటరమణకు భార్య, పాప, బాబు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆలమూరు

టెన్త్ విద్యార్థిని హాసిని స్కూల్‌కి అంటూ వెళ్లి అదృశ్యమైన ఘటనపై ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చెముడులంకకు చెందిన కొంచాడ రాజు, సుజాతల కుమార్తె హాసిని స్థానిక జెడ్‌పి హైస్కూల్లో పదవ తరగతి చదువుతోంది. ఈ క్రమంలో 23న బుధవారం ఉదయం ఎప్పటిలాగే తన స్నేహితురాలు దేవితో కలసి స్కూలుకు వెళ్ళింది. కొంత సమయం తరువాత తల్లిదండ్రులైన రాజు, సుజాతలకు క్లాస్ టీచర్ ఫోన్ చేసి మీ అమ్మాయి స్కూలుకు రాలేదని తెలియజేశారు. విద్యార్థిని హాసినీ కోసం ఆ రోజంతా గాలించి బంధుమిత్రులను సంప్రదించగా ఆచూకీ దొరకకపోవడంతో స్నేహితురాలు దేవిని అడగగా మీ అమ్మాయి మడికికి చెందిన సతీష్ అనే అబ్బాయితో వెళ్లిపోయిందని చెప్పింది. దీనిపై హాసిని తల్లిదండ్రులు వచ్చి ఆలమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గడ్డి మందు తాగిన యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

తల్లిదండ్రులు మందలించారనే మన స్థాపంతో ఈ నెల 23న యువకుడు గడ్డి మందు తాగాడు. అతడిని ఆసుపత్రికి తరలించగా ఈ నెల 24న చికిత్స పొందుతూ మరణించాడు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెంకు చెందిన తాడాల దుర్గాప్రసాద్ (25) తల్లిదండ్రులతో కలిసి ముమ్మిడివరం పోలీస్ క్వార్టర్స్ వెనుక నివసిస్తున్నాడు. ఇతడు ఆప్టింగ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. దుర్గాప్రసాద్ సోదరి అనారోగ్యానికి గురవటంతో పుట్టింటి దగ్గరే ఉండి వైద్య సేవలు పొందుతోంది. వైద్య సేవలకు డబ్బులు లేకపోవడంతో దుర్గాప్రసాద్‌ను తల్లిదండ్రులు సొమ్ములు ఇవ్వట్లేదనిమందలించారు. దీనితో మనస్తాపానికి గురైన అతడు ఈనెల 23న గడ్డి మందు తాగి అపస్మారక స్థితి లోకి వెళ్లాడు. దీంతో అతనిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించాడు. ఈ మేరకు ఎస్ఐ డి జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కిడ్నాప్‌నకు ప్రయత్నించిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - కొత్తపేట

కపిలేశ్వరం మండలం కోరుమిల్లి గ్రామానికి చెందిన దంగేటి వెంకటరత్నం కుమార్తెను కిడ్నాప్ చేయటానికి ప్రయత్నించారని ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలిశెట్టి కష్ణతో సహా తొమ్మిది మంది కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.సురేంద్ర శుక్రవారం తెలిపారు. వివరాలు ఇవి. ఈనెల 20న దంగేటి వెంకటరత్నం ఆమె కుమార్తెతో అంబాజీపేట మండలం ముక్కామల గ్రామం బంధువులు ఇంటికి వెళ్లింది. వారు తిరిగి వస్తుండగా కొత్తపేట బోడుపాలెం వంతెన దాటిన తరువాత సాయిబాబా గుడి సమీపంలో కోరుమిల్లి గ్రామానికి చెందిన పోలిశెట్టి కష్ణ స్నేహితులతో కలిసి తల్లి, కుమార్తెను అడ్డగించాడు. కృష్ణ కుమార్తె తల్లితో మాట్లాడుతూ మీ కుమార్తె, నేను ప్రేమించుకుంటున్నామని తెలిపాడు. దీనిపై ఈనెల 23న కుమార్తె తల్లి తన కుమార్తెను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నం చేశాడని కృష్ణ, అతని స్నేహితులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

పాఠశాలలకు కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయిభూపాలపట్నం జడ్‌పి ఉన్నత పాఠశాల, ఎంపిపి మెయిన్ స్కూల్, ఎంపిపి నెంబర్ వన్ స్కూల్స్‌కు శుక్రవారంటిడిపి నాయకులు మన్యం ప్రసన్నకుమార్, కల్తూరి శ్రీనివాస్, పెనుమర్తి దొరబాబు, సానిపిని సురేష్ సాయంతో కుర్చీ లను అందజేశారని హెచ్‌ఎం మల్లేశ్వరరావు తెలిపారు.

లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై దృష్టి

ప్రజాశక్తి - కాకినాడ



సమావేశంలో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

జిల్లాలో ఆడ శిశువుల పట్ల వివక్షత జరిగే ప్రాంతాల్లో భ్రూణ హత్యలను నివారించడంతో పాటు డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమ శాఖలతో పాటు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ జిల్లా స్థాయి పీసీ, పిఎన్‌డిటి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భ స్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, జిల్లా స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన 153 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్ నెల నుంచి అక్టోబర్ నెల వరకూ 27 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా 220 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వ యం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్య క్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మూడోవ అదనపు జిల్లా జడ్జి పి.కమలాదేవి మాట్లాడుతూ జిల్లాలో చట్ట వ్యతిరేకంగా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాల సమాచారం, నమోదు కానీ స్కానింగ్ కేంద్రాలు, అర్హత లేని వైద్యులు వివరాలను టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3365కు తెలియ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా ఉన్నత స్థాయి అధికా రులు డాక్టర్ ఆర్.రమేష్, డాక్టర్ కెవి.సుబ్బరాజు, డాక్టర్ ఎస్.స్వప్న, డాక్టర్ పి.సరిత, డాక్టర్ కె.అనిత, డిఎస్‌పి.ఆర్.రామచంద్రరావు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభకు నగదు పురస్కారం

ప్రజాశక్తి - సామర్లకోట



నగదు పురస్కారాన్ని అందుకుంటున్న విద్యార్థిని

స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని కె.భవ్యశ్రీ ప్రదర్శించిన ఉత్తమ ప్రతిభకు కలెక్టర్ చేతుల మీదుగా రూ.5 వేలు నగదు పురస్కారాన్ని అందుకుంది. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో 'సేవ్ గర్ల్ చైల్డ్' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఆమెను హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ, డివైఇఒ కెవివి.సత్యనారాయణ, ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య,ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి

ప్రజాశక్తి - పెద్దాపురం



మహాజన సభలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి అన్నారు. శుక్రవారం స్థానిక మెప్మా కార్యాలయంలో సిఎంఎం భ్రమరాంబ అధ్యక్షతన పట్టణ మహిళా సమాఖ్య 12వ మహాజనసభలో ఆమె మాట్లాడారు. బ్యాం కుల అందించే ఆర్థిక సహకారంతో ఉత్పత్తి చేసిన సరుకులను ఆన్‌లైన్లో అమ్ముకునేందుకు ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నాయని అన్నారు. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ద్వారా మహిళలకు నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సెక్రటరీ పూల భవానీ ర్యదర్శి నివేదికను మహాజనసభ ఏకగ్రీవంగా ఆమోదిం చింది. ఈ మహా జనసేన సభలో మెప్మా జిల్లా స్పెషల్ లిస్టు ఐబి.మోహన్‌కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షులు గొల్లపూడి మంగతాయారు, కోశాధికారి ఎన్.విజయలక్ష్మి, మెప్మా సిఒలు పాల్గొన్నారు.

27న జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఈ నెల 27న గొల్లప్రోలులో జిల్లా స్థాయి సీనియర్స్ చెకుముకి సంబరాలను నిర్వహించనున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కెఎంఎంఆర్.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక మాధురి విద్యాలయంలో చెకుముకి సంబరాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి సీనియర్స్ విభాగంలో జరుగుతున్న ఈ సంబరాల్లో పాల్గొనే 8, 9, 10 తరగతి విద్యార్థులు 27వ తేదీ ఉదయం 9 గంటలకే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జెవివి నాయకులు దాడి పద్మనాభం, ఏలేటి నానిబాబు, అనిశెట్టి సీతారామరాజు, మాధురి విద్యాసంస్థల ఛైర్మన్ కడారి తమ్మయ్యనాయుడు, జెవివి ఉపాధ్యక్షులు ఎంవి.సత్యనారాయణ, కార్యదర్శి డి.గోవిందరాజులు, చల్లా గంగాధర్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు వేళంగి విద్యార్థులు

ప్రజాశక్తి - కరప

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు వేళంగి మెర్లాస్ జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికైనట్లు హెచ్‌ఎం కె.భారతి తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న ఎంపిక పోటీల్లో పాఠశాల విద్యార్థులు అండర్-17 క్యాటగిరిలో జావెలిన్ త్రోలో బండే వీర మణికంఠ, 200 మీటర్ల రన్నింగ్‌లో మేడిశెట్టి రాంబాబు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను, పాఠశాల పీడీ సిహెచ్.కృష్ణను ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు అభినందించారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలంటూ ప్రదర్శన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలం వెంకటనగరం గ్రామంలో సిపిఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో భూమిని సాగు చేస్తున్న దళిత, గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గ్రామ సభకు హజరై అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మానకొండ లచ్చబాబు మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుంచి భూమిని సాగు చేసుకుంటున్న దళితులు, గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా ఏ ప్రభుత్వం వచ్చిన మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి సూరిబాబు, ముప్పిడి అప్పలకొండ, బండి రత్నం, ముప్పిడి నూకరాజు, పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్

ప్రజాశక్తి - పిఠాపురం

మెప్మా, పురపాలక సంఘం ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్‌ను స్థానిక మెప్మా కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ మిషన్ మేనేజర్ కె.వెంకటలక్ష్మీ మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు తయారు చేసిన ఆహార ఉత్పత్తులు, సబ్బులు, సెంట్లు, పెనాయిల్, వస్త్రాలు, వన్ గ్రాం గోల్డ్ వస్తువులు, మట్టి బొమ్మలు, డెకరేషన్ సామాన్లు తదితర ఉత్పత్తులు స్టాల్స్ ఏర్పాటు చేసి కొనుగోలుదారులకు విక్రయించడంతో పాటు ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సల్మా, శైలజ, శ్రీవల్లి పాల్గొన్నారు.

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి - పిఠాపురం



ప్రాజెక్టులను పరిశీలిస్తున్న కలెక్టంర్

స్థానిక డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫ్యూచర్ -2024 విద్యా, వైజ్ఞానిక ఎగ్జిబిషన్ ను కలెక్టర్ షాన్‌మోహన్ ప్రారంభించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత పాఠశాల ఆవరణంలో ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గురుకుల పాఠశాల సమన్వయ అధికారి జి.వెంకటరావు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసు, వినిల్‌కుమార్, పిఠాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బివి.వెంకటత్రివేణి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - జగ్గంపేట

పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జగ్గంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక హైస్కూల్లో నిర్వహించిన ఈ పోటీలను ఎస్ఐ రఘునాథరావు పర్యవేక్షించారు. పోటీలలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అమరవీరుల వారోత్సవాల ముగింపు రోజు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం టివిఎస్.రంగారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భాషా నైపుణ్యాలపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రాథమిక స్థాయి నుంచి హైస్కూల్ స్థాయి వరకూ ప్రతి విద్యార్థి భాష నైపుణ్యాలతో పాటు గణితంలో చతుర్విధ ప్రక్రియలపై పూర్తి స్థాయి పట్టు సాధించేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఎంఇఒ-1 వై.శివరామకృష్ణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో జరుగుతున్న ప్రత్యేకతరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతుల తీరు, విద్యార్థుల అభ్యసన స్థాయిలను స్వయంగా పరిశీలించి, విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ, ఉపాధ్యాయులు బి.శ్రీలక్ష్మీ, జి.బేబీరాణి పాల్గొన్నారు.

వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక బీసీ బాలికల, బాలుర వసతి గృహాలను శుక్రవారం ప్రత్తిపాడు కోర్టు న్యాయమూర్తి బుల్లెమ్మ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వంటశాల, తాగునీరు, రికార్డులను పరిశీలించారు. భోజనం మెనూ, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి ఆహారం, వసతి, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని వార్డెన్లను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ రాష్ట్ర నాయకులు బుగతా శివ, బార్ అసోసియేషన్ కార్యదర్శి బొంగుభూరి మధుబాబు, శ్రీ లక్ష్మీ పాల్గొన్నారు.

విద్యార్థులు గౌరవభావంతో మెలగాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రులు, వృద్ధుల పట్ల గౌరవ భావంతో మెలగాలని మహారాణి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి అన్నారు. శుక్రవారం స్థానిక మహారాణి కళాశాలలో జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. వృద్ధుల కోసం 2007లో కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలు, 2011లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రిబ్యునల్స్ అంశాలను సంఘ జిల్లా అధ్యక్షులు బళ్లమూడి సూర్యనారాయణమూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జాస్తి రమేష్, కె.సుధాకర్, జెఎస్‌వి.ప్రసాద్, వి.శ్యామల, టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

క్లస్టర్ ఆసుపత్రికి ఎసి బహూకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ప్రభుత్వ క్లస్టర్ ఆసుపత్రికి పట్టణానికి చెందిన ముస్లిం సామాజికవర్గానికి చెందిన పలువురు శుక్రవారం సుమారు రూ.40వేలు విలువ చేసే ఎసిని బహూకరించారు. ఇటీవల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార సభలో ఆసుపత్రికి ఎసి అవసరతపై కూటమి నాయకులు ప్రకటించారు. దీంతో స్థానిక ముస్లిం నాయకులు ఎండి షఫీయుల్లా, ఎండి సైపుల్లా, స్థానిక జమతుల్ కురేష్ సంఘం నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమలకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వెండి, బంగారు పుష్పాలతో అర్చన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి వెండి, బంగారు పుష్పాలతో అర్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ఆసాదులు పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

దీపావళి సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసే బాణాసంచా అమ్మకపు దుకాణాలకు అనుమతులు తప్పనిసరి అని తహశీల్దార్ చిన్నారావు తెలిపారు. బాణాసంచా విక్రయాలకు సంబంధించిన స్థలాలను శుక్రవారం ఎస్ఐ వెంకటేష్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కొత్తపల్లి, ఉప్పాడ, మూలపేట తదితర గ్రామాల నుంచి 11 దుకాణాలుకు దరఖాస్తులు వచ్చాయని, వాటి స్థలాలను పరిశీలించిన తర్వాత అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

పశుగణనలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

21వ అఖిల భారత పశుగణనలో పాడి రైతులందరూ భాగస్వాములు కావాలని జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో 21వ అఖిలభారత పశుగణన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులంతా తమ తమ పశువులకు సంబంధించి గణన చేయించుకోవాలన్నారు. గొల్లప్రోలు ఎడి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని గేదెలు, ఆవులు, మేకలు, కోళ్లు ఇలా 16 రకాల జంతువుల విషయాలను సేకరించడం జరుగుతుందన్నారు. పిఠాపురం ఎడి పి.రమేష్‌చంద్ర ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పశుగణన జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పశువులను పెంచే రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ పశు వైద్యులు డాక్టర్ ప్రశాంతి, మల్లం పశు వైద్యులు డాక్టర్ రంజిత్ సింగ్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చేనేతలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక సంస్థలు, పాలక వర్గాలు కూర్పులో చేనేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోరింది. శుక్రవారం స్థానిక వెంకీ రెసిడెన్సీలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పప్పు దుర్గారమేష్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంటు పరిధిలో చేనేతలకు జరుగుతున్న అన్యాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. పార్లమెంటు పరిధిలో ఉన్న కూటమి ప్రజాప్రతినిధులకు తమ డిమాండ్స్‌ను తీసుకెళ్తామన్నారు. కూటమి విజయంలో ప్రధాన పాత్ర పోషించిన చేనేతలకు స్థానిక సంస్థల్లో, రాష్ట్ర, జిల్లా, స్థానిక స్థాయి నామినేటెడ్ పదవుల్లో దామాషా ప్రకారం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, బీహార్ మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర కుల గణన నిర్వహించాలన్నారు. చేనేత మంత్రిత్వ శాఖను వారికే కేటాయించాలన్నారు.

విద్యుత్ సరఫరా నిలుపుదలతో ఇబ్బందులు

ప్రజాశక్తి - తాళ్లరేవు



ఒక జెసిబితో తుప్పలను తొలగిస్తున్న వైనం

మండలంలోని గాడిమొగ ఫీడర్ పరిధిలో పలు గ్రామాలకు ఉదయం పూట సుమారు 6 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు రోజులుగా గాడి మొగ పంచాయతీ పరిధి చినవలసల నుంచి గాడిమొగ వరకూ సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను యంత్రం సాయంతో తొలగిస్తున్నారు. ఈ పని కోసం ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తుండడంతో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. కేవలం ఒకే ఒక యంత్రంతో పనిచేయడంతో ఎక్కువ రోజులు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నారు. దీంతో సుమారు 10 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మత్స్యకార గ్రామాల్లో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఎల్ఐ అప్పారావును వివరణ కోరగా తుప్పలు తొలగించడానికి యంత్రాలు పెంచాలని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారి నుంచి స్పందన లేదన్నారు. శనివారం నుంచి పనిచేసే ప్రాంతంలోనే విద్యుత్ సరఫరా నిలుపుదల చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఆదిత్య ప్రొఫెసర్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల హ్యూమానిటీస్ అండ్ బేసిక్ సైన్సెస్ విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.నరేష్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ వచ్చింది. డాక్టర్ కె.శివ నేతృత్వంలో 'కంపోసిట్ వెల్డింగ్ (ప్రొడక్షన్ క్యారెక్టరైజేషన్ అండ్ ఫ్రిక్షన్ స్టిర్ వెల్డింగ్ ఆఫ్ టైటానియం బోరైడ్ రే ఎన్ ఫోర్స్ అల్యూమినియం మాట్రిక్స్ కంపోసిట్స్' అనే అంశంపై నరేష్ సమర్పించిన థిసిస్‌కు ఈ డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్, డీన్ పిఎస్‌విపిఎస్.రవికుమార్, డీన్ ఆర్ అండ్ సి డాక్టర్ సిహెచ్.రాఘవేంద్ర, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.స్పాల్డీ ఎబెనెజర్, తదితరులు నరేష్‌ని అభినందించారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా చెన్నారావు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా దేవరపల్లి చెన్నారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కాకినాడ పిఆర్ ప్రభుత్వ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపకునిగా, అన్నవరం సత్యవతీదేవి మహిళా డిగ్రీ కళాశాలలో పని చేశారు. అనంతరం ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తూ ఇక్కడకు పదోన్నతిపై వచ్చారు. ఈయనకు కళాశాల అధ్యాపక సిబ్బంది, బోధనేతర సిబ్బంది స్వాగతం పలికారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

ప్రజాశక్తి - సామర్లకోట

రీ సర్వే సందర్భంగా గ్రామాల్లో ఏర్పడిన భూమి సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మామిళ్ళదొడ్డి గ్రామానికి చెందిన గ్రామ సభను ఉండూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉండూరు గ్రామ ఉపసర్పంచ్ కొప్పిరెడ్డి రాధాకృష్ణ, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ వై.శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.